# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 200 | హైదరాబాద్ | ఆదివారం | 03- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు

- 11 నెలల్లోనే సంక్షమం, అభివృద్ధి పరుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- బిఆర్ఎస్ దుష్పరిపాలనకు చరమగీతం పాడాం
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం
- ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం



**హైదరాబాద్,నవంబర్2(ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని మిగతా 2లో..

కార్తీక మాసంలో ప్రయాణికులకు

# టీజీఎస్ ఆర్టీసీ గుడ్‌న్యూస్



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

TGSRTC పవిత్ర కార్తీక మాసంలో ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట, తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఆర్టీసీ పనితీరు, కార్తీక మాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకం, తదితర అంశాలపై హైదరాబాద్ బస్ భవన్ నుంచి టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వర్చువల్‌గా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వమించారు. ఆర్టీసీకి కార్తీక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సజ్జనార్ దిశానిర్దేవం చేశారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ నెల 15న కార్తీక మిగతా 2లో..

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

- తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



2 లో

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

- ప్రశ్నిస్తే కేసులు పెటట్ఇ బెదిరిస్తారా
- శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు


**హైదరాబాద్,నవంబర్2(ప్రజాక్షేత్రం:**

ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా మిగతా 2లో...



# జమ్ముకశ్మీర్‌లో వరుస ఎన్‌కౌంటర్లు..

- ముగ్గురు ఉగ్రవాదులు హతం



**ప్రజాక్షేత్రం:జమ్ముకశ్మీర్**

జమ్ముకశ్మీర్ మరోసారి వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతోంది. శ్రీనగర్ లోని కన్యర్ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఓ విదేశీ ఉగ్రవాది ఉన్నట్లు అధికారులు తెలిపారు. నలుగురు సీఆర్‌పీఎఫ్ జవాన్లకు గాయాలయ్యాయి. గాయపడ్డ జవాన్లను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఉగ్రవాదులు నక్కిన ఇంటిని సైన్యం స్వాధీనం చేసుకుంది. మరోవైపు అనంత్‌నాగ్‌లో కూడా ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో కూడా ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారు. హల్కర్‌గల్లీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. అయితే ఆర్మీ వెంటనే కూంబింగ్ చేపట్టింది. ఇద్దరు విదేశీ ఉగ్రవాదులను మిగతా 2లో..

# రెండో దశకు గ్రీన్ సిగ్నల్..

- కొత్తగా 5 మార్గాల్లో హైదరాబాద్ మెట్రో..

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రో రెండో దశ పనులకు శ్రీకారం చుట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. ఇందుకోసం ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో 196ని జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మిగతా 2లో..




# స్కూల్‌పై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు



- ఆందోళనకు దిగిన స్థానికులు

**హైదరాబాద్,నవంబర్2(ప్రజాక్షేత్రం:**

ఖైరతాబాద్‌లోని శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎల్లారెడ్డిగూడెంలో హై టెన్షన్ కరెంటు వైర్లు ప్రభుత్వ స్కూల్‌పై తెగిపడ్డాయి. వైర్లు మిగతా 2లో..

# తెలంగాణలో ఒంటిపూట బడులు

- అమలు, వేళలు ఇలా..!!



**హైదరాబాద్ నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుల గణన అంశాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ఈ ప్రక్రియ కోసం టీచర్ల సేవలను వినియోగించుకోనుంది. దీంతో, రాష్ట్రంలోని బడులను ఒంటి పూట నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటి పూట బడులు జరగనున్నాయి. బడులు నిర్వహించే సమయాలను అధికారులు ఖరారు చేసారు

**ఒంటిపూట బడులు**

తెలంగాణలో పేరెంట్స్ కు బిగ్ అలర్ట్. వేసవి కాలం రాకముందే ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుల మిగతా 2లో..

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

ఆదివారం 03 నవంబర్ 2024

# వర్గీకరణ పూర్తయ్యే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

## – ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



**జన్నారం నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకు రాష్ట్ర ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ధర్మయుద్ధ సదస్సు మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాలులో శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ప్రభుత్వంపై పోరాడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట తప్పి మాటలతో మభ్యపెడుతున్నారని అన్నారు. 30 ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు చేసిన ఫలితంగా సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ బ్రహ్మయ్య మాదిగ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ మాదిగ, మండల అధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జంగం రవి మాదిగ, ప్రచార కార్యదర్శి ముల్కాల రమేష్ మాదిగ, సీనియర్ నాయకులు మంద చిన్నయ్య మాదిగ, మామిడిపల్లి ఇందయ్య మాదిగ, దుమ్మల ఎల్లయ్య మాదిగ, దూమల్ల రమేష్ మాదిగ, మంద రాజేష్, శ్రీపల్లి అంజన్న మాదిగ, కొండుకూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

**హైదరాబాద్,నవంబర్2ప్రజాక్షేత్రం:**

కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశు సంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రి ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

మెదటిపేజీ తరువాయి

ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# కార్తీక మాసంలో ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ గుడ్‌న్యూస్

మెదటిపేజీ తరువాయి

పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. అలాగే, ఏపీలోని పంచారామాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు వివరించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను http://tgsrtcbus.in వెబ్‌సైట్‌లో చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించారు.

### బస్ ఆన్ కాంట్రాక్ట్(బీవోసీ) చార్జీలు తగ్గింపు

అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్లు సజ్జనార్ తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్‌కు రూ.11, ఎక్స్ ప్రెస్ రూ.7, డిలక్స్ రూ.8, సూపర్ లగ్జరీ రూ.6, రాజధాని రూ.7 మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. శబరిమలకు, శుభ ముహుర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను బుకింగ్ చేసుకుని.. క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

# తెలంగాణలో ఒంటిపూట బడులు

మెదటిపేజీ తరువాయి

గణన మొదలు కానుంది. సమగ్ర కులగణన కోసం 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లతో పాటు 3,414 ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లను ప్రభుత్వం నియమించింది. అలాగే మరో 8 వేల మంది ఇతర సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగం చేసింది. దీంతో సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లు ఒక్కపూటే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### టీచర్లకు కొత్త విధులు

దీంతో, ఇక ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు టీచర్లు స్కూళ్లలో పనిచేయాలి. అనంతరం కులగణన కోసం ఇంటింటికీ వెళ్లాలి.

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు

మెదటిపేజీ తరువాయి

నెరవేర్చింది. అన్ని టీజీఎస్‌ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్దిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

## – శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
## – నదీస్నానాలకు ప్రాధాన్యం

**హైదరాబాద్,నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. శనివారం నుంచి కార్తీక ప్రవేశంతో శైవాలయాలు కిటకిటలాడాయి. అలాగే నదీతీరాలు, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానాలకు ప్రజలు చేరుకున్నారు. నదీతీర శైవ క్షేత్రాలు కార్తికమాసం శోభను సంతరించుకున్నాయి. కార్తికమాసం తొలిరోజు కావడంతో శనివారం తెల్లవారుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహాశివునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముక్కంటి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్నారు. భద్రాచలంలో పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు.. కార్తిక దీపాలు వదులుతున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనం గావిస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు బారులు తీరారు.



సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి, కృష్ణా తీరంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజామునే స్వామివారిని దర్శించుకున్న భక్తులు, కార్తిక దీపాలు వెలిగించారు. కాగా, కార్తికమాసం సందర్భంగా భక్తుల కోసం పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. వివిధ డిపోల నుంచి అన్నవరం, కాళేశ్వరం, శ్రీశైలం, అరుణాచలం, వేములవాడతోపాటు ప్రసిద్ధ శివాలయాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటుచేసింది. శ్రీశైలం, శ్రీకాళహస్తి, అన్నవరం, పట్టిసీమ, ద్రాక్షారామం, సామర్లకోట తదితర క్షేత్రాల్లో భక్తులు ఉదయం నుంచే దర్శనాలకు వచ్చారు.

# ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

**న్యూఢిల్లీ,నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):**

ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధీనంలోని మైక్రోబ్లాగింగ్ సైట్ ఎక్స్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. నవంబర్ 5న జరగున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రమోట్ చేయడంలో బిజీగాఉన్న మస్క్.. తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలిసింది. తాజా రౌండ్‌లో ఎక్స్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నది ఇంకా స్పష్టత రాలేదని సదరు నివేదిక తెలిపింది. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఉద్యోగులకు ఓ పేజీ నివేదిక ఇవ్వాలని ఎక్స్ కోరింది. దాని ఆధారంగా ఉద్వాసన పలికినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఉద్యోగులకు మెయిల్స్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే, ఈ తాజా లేఆఫ్స్‌పై ఎక్స్ బహిరంగంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# జమ్ముకశ్మీర్‌లో వరుస ఎన్‌కౌంటర్లు..

మెదటిపేజీ తరువాయి

మట్టుబెట్టింది.కాశ్మీర్ డివిజన్‌లోని రెండు చోట్ల భద్రతా సిబ్బంది, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. కశ్మీర్ డివిజన్‌లోని శ్రీనగర్ జిల్లా ఖన్యార్‌లో తెల్లవారుజాము నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఈ ఘటనలో ఓ ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 1-2 మంది ఉగ్రవాదులు దాగి ఉండే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. శ్రీనగర్ ఖన్యార్ నివాస ప్రాంతం, అందువల్ల భద్రతా దళాలు ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.. దీని ఫలితంగా ఆపరేషన్ సమయం తీసుకుంటోందని పేర్కొంటున్నారు. రెండో ఎన్‌కౌంటర్ దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని లార్నూలో జరిగింది.. ఇందులో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు ఆర్మీ ధృవీకరించింది. ఈ విధంగా మొత్తం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.సెంట్రల్ కశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఆర్మీ వాహనంపై కాల్పులు జరిగిన ఘటన తర్వాత బందిపొరలో పెద్ద ఎత్తున సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. సెంట్రల్ కాశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలోని మాగంలో ఉగ్రవాదులు గత రాత్రి ఇద్దరు వలస కార్మికులపై దాడి చేసి గాయపరిచారు.. దీని ఫలితంగా దాడి చేసిన వారిని పట్టుకునేందుక ఆర్మీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది.

### స్పందించిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్..

జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తరువాత ఉగ్రదాడులు పెరిగిపోవడంపై స్పందించారు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్. సరిహద్దుల్లో పరిస్థితి పూర్తిగా అదుపు లోనే ఉందన్నారు. ఉగ్రవాదులపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపుతున్నట్టు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని సందర్శించారు రాజ్‌నాథ్. అధునాతన ఆయుధాల తయారీని ఆయన పరిశీలించారు.

# రెండో దశకు గ్రీన్ సిగ్నల్..

మెదటిపేజీ తరువాయి

భాగస్వామ్యంతో రెండో దశ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లను వెచ్చించనుంది. ప్రస్తుతం నగరంలో కొత్తగా 5 మార్గాల్లో మెట్రో రెండో దశ పనులు చేపట్టనున్నారు. కారిడార్ 4లో నాగోలు- శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ- కోకాపేట వరకు 11.6 కిలో మీటర్లు, కారిడార్ 6లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, కారిడార్ 8లో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలో మీటర్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రెండో దశలో మొత్తం 116.4 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. అయితే అందులో మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, పార్ట్-బిలో నిర్మించనున్న శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్ల మార్గానికి సర్వే జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇక హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# స్కూల్‌పై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు

మెదటిపేజీ తరువాయి

పడిన స్థలంలో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో జనవాసాల మధ్య నుంచి 34 కెవి హై టెన్షన్ లైన్ తొలగించాలని స్థానికులు ధర్నాకు దిగారు. శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. సోమాజిగూడ కాంగ్రెస్ కార్పొరేటర్ స్థానికులతో కలిసి ఆందోళనకు దిగారు.

## విశాఖ సిరిపురం జంక్షన్‌లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు



**విశాఖపట్నం, నవంబర్ 2 (ప్రజాక్షేత్రం):**

విశాఖ సిరిపురం జంక్షన్‌లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మున్సిపల్ మంత్రి పి. నారాయణ, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబువైసిపి హయాంలో రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి గత 5 ఏళ్లలో రోడ్లపై తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు వైసీపీ నేతలు ప్రజాధనం దోచుకుని తమ అవసరాలు పూడ్చుకున్నారు తప్ప రోడ్ల పై గుంతలు పూడ్చలేదు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలోని రోడ్లపై ఉన్న గుంతల్ని పూడ్చుతాం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది విశాఖ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతాం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

## 12న అల్లిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదిని వేడుకలు



**అల్లిపురం, నవంబర్ 2 (ప్రజాక్షేత్రం):**

విశాఖ పట్నం దక్షిణ నియోజక వర్గం పరిధి అల్లిపురం శ్రీ వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ బల్లిగిరి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 12వ తేదీన కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి తెలియజేశారు. ఆరోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామివారికి సహస్ర నామార్చన జరుగుతుందని పూజా టికెట్టు 50 రూపాయలని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్నందున భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని సందర్శించాలని కోరారు. 7 శనివారాల్లో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే సహస్రనామార్చనలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో 350 రూపాయలు టికెట్ చెల్లించి రసీదు పొందాలని చెప్పారు. భార్యాభర్తలు కూడా ఈ పూజలో పాల్గొనవచ్చని చెప్పారు. శ్రీ దేవస్థానంలో జరుగు నిత్య పూజల్లో పాల్గొనే భక్తులు నెలరోజులుగాను 150 రూపాయలు చెల్లించాలని ఆఖరి శనివారం ప్రసాదం ఇవ్వబడుతుందని తెలియజేశారు. డిసెంబర్ 16 నుండి నెల రోజులు పాటు ధనుర్మాస ఉత్సవాలు జరుగుతాయని జనవరి 13న భోగి పండుగ రోజున జరుగు గోదాదేవి కల్యాణ వేడుకల్లో పాల్గొనే భక్తులు దేవస్థానంలో వెయ్యి నూట పదహారు రూపాయలు చెల్లించి రసీదు పొందాలన్నారు. ధనుర్మాస పూజలో పాల్గొనేవారు నెలరోజులుగాను 300 రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. జనవరి 16న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జాతర నిర్వహిస్తామని జీవీ రమాబాయి తెలియజేశారు.

## ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్.

- ముఖ్యమంత్రి ఫోటో లేకుండా వైద్య సేవలు.
- మండిపడుతున్న స్థానికులు.




**పెద్దేముల్ నవంబర్ 2(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ముఖ్యమంత్రి ఫోటో లేకుండా వైద్య సేవలు అందిస్తున్న పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఇదిలా ఉంటే.. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్న, ప్రభుత్వ కార్యాలయంలో సీఎం ఫోటో పెట్టాలనే నిబంధనలను పూర్తిగా విస్మరించారు వైద్యాధికారులు. దీంతో స్థానికులు తీవ్రంగా మండిపడు తున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెలలు గడుస్తున్న, ఇప్పటివరకు మండల వైద్యాధికారి ఛాంబర్లో సీఎం ఫోటో పెట్టకపోవడం విడ్డూరం, ఇది ముఖ్య మంత్రికే అవమానం అంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ముఖ్యమంత్రి పోటోను ఆసుపత్రిలో పెట్టాలి, లేదంటే భారీ ఎత్తున ఆసుపత్రి ముందు నిరసన చేపడతామని స్థానికులు మండిపడుతున్నారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ఆక్షేపించారు.



# అమరుల ఆశయ స్వప్నాల బాటలో సాగుదాం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్
- మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ







**ప్రజాక్షేత్రం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ముకమామిడి పంచాయితీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ సభ్యులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ పాల్గొని గట్టగూడెం గ్రామంలో కణితి నాగేశ్వరావు స్థూపానికి నివాళులర్పించి మరియు ముకమామిడి గ్రామంలో తుర్సం కృష్ణ స్థూపానికి నివలర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో పాల్గొని మాట్లాడుతూ. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారు. తెలుగు మాగాణం మీద సాగిన విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు యూదులు వీరమరణం పొందారు అని. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి సంఘం సింగమై కదిలి,జమీందారీ,జగీర్ధారీ కోటలు కూల్చి,మూడువేల గ్రాములలో ఎర్రజెండా రాజ్యాన్ని స్థాపించింది. పదిలక్షల ఎకరాల భూమిని పంచి,వెట్టి చాకిరిని రద్దు చేసిన ఆ పోరాటం చారిత్రాత్మకమైనది .మట్టి మనుష్యులను విప్లవ యోధులుగా మలిచిన చరిత్ర దానిది. 1951 నుంచి 1967 దాకా కమ్యూనిస్టు ఉద్యమంలో స్తబ్దత,అంతర్మధనం నడిచింది. లక్షల పరితుల 1967 లో నగ్జల్బరి రైతుల భూమి పోరాటం. 11 మంది బలిదానం భారత వినిలాకాశంలో ఒక కొత్త మెరుపులను ఆవిష్కరించింది. నగ్జల్బరి,శ్రీకాకుళం,గోపి వల్లభాపూర్ తదితర ఎన్నో చోట్ల పోరాటలు బద్దలైనాయి. ఆ తర్వాత వాటి అనుభవాలను బైరిజు వేసుకుంటూ గోదావరి లోయ పోరాటం సాగింది. ఈ పోరాటాలన్నీ రివిజనిజం మీద, మితవాదం మీద ఆగ్రహంతో మరో కోసకు కొట్టుకపోయి అతివాద అవకాశవాద విధానాలకు బలయ్యాయి అని. ఎన్నో సంఘర్షణాలు-ఎన్నో అనుభవాలు. పీడిత ప్రజల అంకితభావం,ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడం ఒక విలువగా,విప్లవ తేజంగా భావించారు. యాభై అయిదు ఏడ్ల కాలంలో విప్లవ ఉద్యమం కోసం తమ ప్రాణాలర్పించారు. భారత విప్లవ ఉద్యమంలో,స్వతంత్ర ఉద్యమంలో, భగత్ సింగ్,ఆజాద్,అల్లూరి, కర్తార్ సింగ్ లాంటి వారు ఎందరో వీర కిశోరాలు తృణప్రాయంగా ప్రాణాలర్పించారు. ఇక నాగ్జల్బరి తరం లో కమ్రెట్స్ సత్యనారాయణ సింగ్,చారు మంజుందారీ, కాను సన్యాల్,దేవులపల్లి,తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి,కొల్లా వెంకయ్య,మాదాల నారాయణస్వామి. గోదావరి లోజ పోరాట వారదులుగా సరైన పంథా కోసం జీవితం అంతా శ్రమించిన కామ్రేడ్స్ రాయల సుభాష్ చంద్రబోస్,టీవీ కృష్ణ,కోట్ల రామ నర్సయ్య,రామచంద్రయ్య గడ్డం వెంకట్రామయ్య, అమరవీరులు పిట్ల ఎల్లయ్య,ఏనుగు అప్పయ్య విద్యార్థి ఉద్యమ నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి లాంటి వారు ఎందరో అమరులయ్యారు ఒక్కరా... ఇద్దరా ఎన్నో వందల మంది ప్రాణార్పణ చేశారు అని ఆ అమర యోధులందరినీ పేరుపేరునా తలుచుకుందాం. నివాళు లర్పిద్దాం. వారి త్యాగాలను గానం చేద్దాం. వారి బాటాను ఎంచుకుందాం. వారు ఆశించిన సోషలిస్టు రాజ్యం,ప్రజారాజ్య నిర్మాణం కోసం ప్రజలను వర్గ పోరాటాలలోకి,సామూహిక తిరుగుబాటులోకి సమీకరిద్దాం. ఈ పరిస్థితులలో విప్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శపదం పునాలి. ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత అని మాట్లాడారు. నవంబరు ఒకటి నుంచి నవంబర్ తొమ్మిది వరకు సంస్కరణ సభలు జరుపుకోవాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శిలు కనితి వెంకటేశ్వర్లు తూర్సం భవాని,పైద కోటేశ్ కాకా బాబురావు సున్నం రాజులు,కొండ్రు శ్రీను కిసరి బాబురావు,దేవాళ్ళ దాసరి,కొండ్రు శ్రీను,దండా గోపాలరావు ఎస్.కె ఇబ్రహీం పాయం ముత్తయ్య,కణితి వీరస్వామి,గడ్డం వరప్రసాద్ పాయం రవి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కందుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

- రాజకీయాలకతీతంగా సేవలు
- పుష్పవతి అయిన అమ్మాయిలకు పట్టుబట్టలు,వెండిపట్టీలు అందజేత



**విశాఖ, దక్షిణం నవంబర్ 2(ప్రజాక్షేత్రం):**

విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వి రామంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో తన సేవలను విస్తరించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా అల్లిపురం ఎల్లపు వారి వీధిలోపుష్పవతి అయిన చంద్రిక అలాగే జోషికలకు పట్టు బట్టలు, వెండి పట్టీలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా మతాలకు అతీతంగా తన సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కేవలం తన వార్డు మాత్రమే కాకుండా నియోజకవర్గంలో గల పలు వార్డులలో ప్రజలకు సేవలు అందించేందుకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. సేవే లక్ష్యంగా తాను ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలను తన సొంత నిధులతో చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎల్లవేళలా తాను ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. జనసేన పార్టీ నార్త్ ఇంచార్జ్ ఉషా కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న డాక్టర్ కందుల నాగరాజుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆయన కేవలం తన వార్డుకు మాత్రమే కాకుండా నియోజకవర్గంలో గల ప్రజలందరికీ కూడా ఆయన సేవలను అందిస్తున్నారని కొనియాడారు. రోజు ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ ఆయన ఎప్పుడు ప్రజలలో ఉంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదిబాబు, ప్రసాద్, కుమారి, వర, శ్రీదేవి, కోదండమ్మ , సూర్యకుమారి, 32 వార్డ్ ఇంచార్జ్ కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్,సీరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీ కనక దుర్గ వైన్స్‌లో చోరీ

- సుమారు రూ.5 నుంచి 10వేలు తీసుకెళ్లినట్లు వైన్స్ యజమాని వెల్లడి.
- రూ.5 వేల విలువగల మందు బాటిల్ మాయం
- వైన్స్ లోని సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన దొంగ దృశ్యాలు.




**పెద్దేముల్ నవంబర్ 2(ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీ కనక దుర్గ వైన్స్ లో శనివారం మధ్యరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై గిరి, వైన్స్ యజమాని కలాల్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఎప్పటిలాగే యధావిధిగా శుక్రవారం ఉ10:30 గంటలకు వైన్ షాప్ ఓపెన్ చేసి, అదే రోజు రాత్రి 10 గంటలకు షాపు బందు చేసి వెళ్లిపోయాము. మరుసటి రోజు శనివారం ఉదయం 10:30 గంటలకు వచ్చి షాపు ఓపెన్ చేసి చూసే సరికి, షాప్ లో ఉన్న సరుకు మొత్తం చిందర వందరంగా కనిపించింది. దీంతో కాసేపటి వరకు మాకు ఏమీ అర్థం కాలేదు. షాప్ మొత్తం తిరిగి చూసేసరికి, షాప్ వెనుక భాగంలో ఉన్న కిటికీ యొక్క ఇనుప కడ్డీలను తొలగించుకొని, షాపు లోపటికి ప్రవేశించి, కౌంటర్ దగ్గరికి వచ్చినట్లు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఈ క్రమంలో కౌంటర్లో ఉన్న నగదు రూపాయలు సుమారు ఐదు నుంచి పదివేల వరకు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు తెలిపారు. అంతేకాకుండా షాప్ లో ఉన్న మందు బాటిల్లు సుమారు రూ. 5 వేలు విలువగల బ్లెండర్ స్ప్రైట్ బాటిల్ లను కూడా తీసుకెళ్లినట్లు షాప్ యజమాని వెల్లడించారు. ఇట్టి విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరి వెల్లడించారు.




## అలరించిన స్వర మనోహారం




**విశాఖపట్నం, నవంబర్ 2 (ప్రజాక్షేత్రం):**

,ప్రముఖ గాయకుడు మనోహర్ నెల్కొల్పిన స్వర మనోహరం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శుక్ర వారం సాయంత్రం ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీభిమానుల్ని ఆకట్టుకుంది. విశ్వ ప్రసాద్, కోమలి, మనోహర్, దేవరాజ్, సావిత్రి, శివ నారాయణ, హర్ష ప్రియ, పార్ధ సారధి, అలేఖ్య, ఎస్ ఎన్ రావు, సాత్విక, ఆదినారాయణ, తులసి, సత్య, అను తదితరులు ఆలపించిన గీతాలు రస హృదయాలను కట్టి పడేశాయి. కార్యక్రమంలో విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఎడీసీపీ మహ్మద్ ఖాన్, గాయని మను పల్లా తదితరులు పాల్గొన్నారు. - చెన్నా తిరుమలరావు,

## జాతీయ సేవా పథకం శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ప్రజాక్షేత్రం న్యూస్ :**

అశ్వారావుపేట ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడారు. దమ్మపేట మండలం మల్కారం రైతు వేదికలో నేటి నుంచి 8వ తేదీ వరకు జరగనున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు వారం రోజులపాటు మల్లారం గ్రామంలోనే ఉంటూ గ్రామస్థులతో మమేకమవుతారని చెప్పారు.

## పోడు భూముల విషయంలో
# ఇరు వర్గాల మధ్య ఘర్షణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల ప్రజాక్షేత్రం న్యూస్ :**

చంద్రుగొండ మండలం రవికంపాడు గ్రామంలో శనివారం పోడు భూముల విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోడు భూమి విషయంపై పత్తి పంటలోనే ఇరువర్గాలు విచక్షణరహితంగా కత్తులు, గొడ్డల్లతో దాడులు చేసుకున్నారన్నారు. ఈ దాడి లో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# తెలంగాణ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలి

- కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయండి
- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 2 (ప్రజాక్షేత్రం)

ఉదయపూర్ డిక్లరేషన్ తో దేశంలో ఎక్కడలేని విధంగా సామాజిక న్యాయం, బహుజనులకు ప్రజాప్రతిని రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్రంలో కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న కుల గణనను ప్రతిష్టాత్మంగా తీసుకొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన సాగిన కుల గణన, సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి కులగణన సర్వే మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా స్థాయి సన్నాక



కార్యక్రమ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్ సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ తదితరుఅన్ని వర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధ్యంలో ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమాన ప్రాతినిధ్యం కోసం ఈ సర్వే ఉపయోగపడుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలన్నారు.జెడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ తదితరులు మాట్లాడుతూ సీఎం చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని మహా యజ్ఞంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.డాక్టర్ జి. వి. వెన్నెల , డిసిసి అధ్యక్షులు కే. యమ్ ప్రతాప్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, మరియు జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం ప్రజాక్షేత్రం న్యూస్

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఈనెల 18, 19, 20వ తేదీలలో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. విద్యార్థులకు ఆరోగ్యం, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అభిరుచి కలిగించే లాగా సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్వోని సన్మానించ ఆసుపత్రి సూపరిండెంట్. డాక్టర్. రామచంద్రయ్య.

వికారాబాద్ నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):



వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామచంద్రయ్య నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట రవణ ను మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ యొక్క సహాయ సహకారాలు హాస్పటల్ కావలసిన మెడిసిన్ సపోర్ట్ చేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతకుముందు ఆర్ ఎం ఓ గా వీధులు నిర్వహిస్తూ ఉండేవారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించడం సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- నవ సమాజ నిర్మాతలు గురువులే



పెద్దేముల్ నవంబర్ 2(ప్రజాక్షేత్రం):

పెద్దేముల్ మండల పరిధిలోని బండమీదిపల్లి ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులను, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలు పాఠశాలలో విద్యార్థులకు సేవలందించి, బదిలీ పై వెళ్లడం చాలా బాధాకరమని భావోద్వేగానికి గురయ్యారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్మాతలు కేవలం ఉపాధ్యాయులేనని విద్యార్థుల తల్లి దండ్రులు కొనియాడారు.ఈ క్రమంలో ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలి తాలలో ఉద్యోగం సంపాదించి, బండమీదిపల్లి ప్రాథమిక పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులను కూడా శాలువాలు, పూల దండ లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఉప సర్పంచ్ మానెప్ప, మల్లప్ప, ప్రియాంక, గ్రామస్తు లు, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికైనా,ధనవంతునికైన ఓటు హక్కు ఒకటే

- ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్.
- కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పైన అవగాహన సదస్సు.



పెద్దేముల్ నవంబర్ 2(ప్రజాక్షేత్రం):

భారతదేశంలో ఉన్న పౌరులందరికీ కుల,మత, వర్ణ, పేద, ధనిక అనే తారతమ్యము లేకుండా,18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు వేసే హక్కు ఒకటే అంటూ పెద్దేముల్ మండల తాహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఓటు హక్కు పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు వేయాలంటే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఆయన సూచించారు. మన గ్రామంలో మంచి పరిపాలన అందించే ఒక గ్రామ సర్పంచును



ఎన్నుకోవాలంటే ఓటు అవసరం. కాబట్టి, 18 సంవత్సరాలు నిండిన మీరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. మన భారతదేశంలో చిన్న రైతు నుండి రాష్ట్రపతి వరకు ఓటు హక్కు ఒకే విధంగా ఉంటుంది. ఓటు హక్కు అనేది కత్తి కంటే పదునైంది, ఓటు మన దగ్గర ఉన్నది అంటే, ఎంత గొప్ప వారైనా మన దగ్గరికి వచ్చి మాట్లాడి.. బ్రతిమిలాడాల్సిందేనని ఆయన వెల్లడించారు. ప్రపంచ దేశాల కంటే భారతదేశం, జనాభా ప్రాతి పదికన మొదటి స్థానంలో ఉంది. ఇంత పెద్ద దేశానికి ప్రాతి నిధ్యం వహించాలంటే, మన దగ్గర ఉన్న ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కాబట్టి అర్హులు అయినా ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇదిలా ఉంటే... పెద్దేముల్ మండల తాహసిల్దార్గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో.. తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ను,తాండూర్ ఎక్సైజ్ ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## పరవాడ గ్రామంలో టి.డి.పి సభ్యత్వ నమోదు కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి




పరవాడ నవంబర్ 2 (ప్రజాక్షేత్రం) :

అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ముఖ్యఅతిథిగా విచ్చేసి శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు , మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు , గండి వంశీ (టిడిపి యువ నాయుకులు) కన్నూరు వెంకట రమణ(సర్పంచ్), చింతకాయల ముత్యాలు(రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సర్పంచ్, వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు), బొండా తాతారావు, పైలా రామచంద్రరావు(జిల్లా సంస్కృత విభాగం కార్యదర్శి), బొండా సన్ని దేముడు(జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు), కూ%శీ%ద్రపు శ్రీరామ్ మూర్తి(ఎంపిటిసి), సూరాడ బంగారు రాజు (ఎంపీటీసీ),ఇందల కొండలరావు,(మాజీ ఎంపీటీసీ) నకిరెడ్డి చిన్నారావు(బిసి సెల్ అధ్యక్షులు), గంటల పైడిరాజు(మాజీ ఎంపిటిసి) గండి లక్ష్మి, మునాసల కోటి, బోట్ల సన్ని బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన నీలంమధు ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సంగారెడ్డి నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):



సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవనము నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి , రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎం.పి. కంటెస్టెడ్ అభ్యర్థి మరియు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ అయిన నీలం మధు ముదిరాజ్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు మరియు వారి కుల బంధువులతో కలిసి శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే ఇంటింటి సర్వేకు మన ప్రభుత్వం 56 కాలమ్స్ నకు సంబంధించిన వివరాలను పొందుపరిచిందని, వాటికి కచ్చితంగా మన మందరం సమాధానం ఇస్తూ ఇట్టి సర్వేను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్య విషయ ఏమంటే ముదిరాజ్ బంధువులందరూ తమ పేరుపక్కన ముదిరాజ్ అని వివరంగా రాయించాలని , అప్పుడే మన రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య కచ్చితంగా తెలుస్తుందని పులిమామిడి రాజు విజ్ఞప్తి చేశారు. దీని ప్రకారంగానే మనకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో ముదిరాజులకు రిజర్వేషన్ లభిస్తుందని తెలియపరిచారు. కావున ప్రతి ఒక్కరూ ఇట్టి సర్వేకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తదుపరి ఇంత చక్కటి బీసీ కులగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకుగాను సి.ఎం రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి మరియు సదాశివపేటకు సంబంధించిన ముదిరాజులు మాజీ కౌన్సిలర్ పట్నం సుభాష్, నల్ల శంకర్, రఘు, సంగారెడ్డి ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, తిర్మల్, జనార్ధన్, కోత్లాపూర్ శ్రీనివాస్, రామ కృష్ణ, రాములు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఎస్సారెస్పీ కాలువ మట్టి తరలింపు...




చివ్వేంల నవంబర్ 02(ప్రజాక్షేత్రం):

అక్రమంగా ఎస్సారెస్పీ కాల్వ మట్టి తరలింపు.. వివరాలకు వెళ్తే చివ్వేంల టు కాసిం పేట మార్గమధ్యలో ఎస్సారెస్పీ కాలువ రాత్రి వేళలో కాలువని టీఎస్ 29 ఎం1005 నెంబర్ గల జెసిబి తో సహాయంతో మట్టితోమి అక్రమంగా అమ్ముకుంటున్నారని, గ్రామస్తులు పేర్కొన్నారు.. గ్రామస్తులు మాట్లాడుతూ కాలనీ తోమడం విడ్డూరంగా ఉందని అన్నారు.. కాలం నుంచి మేము నిత్యం రాకపోకల నడుపుతాము.. ఇలా కాలువనిపోవడం మా పొలాలకు అడ్డుగా వస్తుందని గ్రామస్తులు అంటున్నారు.. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షించి టాక్టర్ యజవానిపై జెసిబి వానంపై కేసు నమోదు చేయాలని కోరారు.

## పరవాడలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



పరవాడ నవంబర్ 2 (ప్రజాక్షేత్రం) :

అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం మండల కేంద్రమైన పర్వాల గ్రామంలో బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేరుగా లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరస్తూ ప్రతినెలా ఒకటో తేదీన తెల్లవారు జామునుండే నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండగల నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు , మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, తానం సర్పంచ్ కల్లూరు దేవి వెంకటరమణ, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధికార ప్రతినిధి పైలా ర

## వీరశైవ సాహిత్య సదస్సుకు తరలిరండి



సంగారెడ్డినవంబర్ 02 (ప్రజాక్షేత్రం):

శ్రీశైల సూర్య సింహాసనాదీశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురువులో డాక్టర్ చెన్నా సిద్ధపండితరాధ్య శివాచార్య వాహ స్వామి వారి ఆశీస్సులతో, మరియు షటస్థల బ్రహ్మ శివాచార్య మహాస్వాముల, పూజ్య శ్రీ స్వాముల నేతృత్వంలో వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ వారు ఆధ్వర్యంలో 3-11-2024 ఆదివారం ఉదయం 9:30 నుంచి 5:00 వరకూ నిర్వహించ బడు తున్న వీరశైవ సాహిత్య సదస్సుకు అందరూ కూడా తరలి రావాలని వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ అధ్యక్షులు గందిగే రాజు అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీశైల జగద్గురువు గారి సాన్నిధ్యం లోనిర్వహించబడే సాహిత్య సదస్సు సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం ఎడ్ల బజారు వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నిశెట్టి జయప్రకాష్ అన్నారు.ఈ సదస్సు లో ప్రముఖ వక్తలు,ప్రవచన కర్తలచే ప్రవచనం,మరియు పత్ర సమర్పణాది కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు స్వాములు పాల్గొననున్నారు. అని సమాజం నిర్వాహకులు తెలియజేశారు.

## రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితని కలిసిన పైల రామచంద్రరావు




పరవాడ నవంబర్ 2 (ప్రజాక్షేత్రం) :

అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మిషన్ పాత్ హెూల్ ఫ్రీ ఏపీ " పేరిట రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు చేపట్టనున్న రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా , సభా ప్రాంగణం వద్ద రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



ప్రజాక్షేత్రం:మనో హరాబాద్ మండలం పోతారం

నలుగురు మృతి వాటర్ ట్యాంకర్-బైక్ ఢీకొని నలుగురు మృతి మనో హరాబాద్ మండలం పోతారం దగ్గర ఘటన పోతారం దగ్గర రోడ్డుపై ధాన్యం ఆరబోసిన రైతులుధాన్యం కుప్పలు ఉండటంతో ఒక వైపు నుంచే రాకపోకలు ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీన్న ట్యాంకర్, నలుగురు మృతి

## కొత్తపల్లి విద్యుత్ ఏఈగా బాలరాజు



నవంబర్ 2 ( ప్రజాక్షేత్రం): నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం

విద్యుత్ ఏ ఈ గా పెద్దకోట్ల బాలరాజ్ శనివారం రోజు పదవిబాధ్యతలు స్వీక రించారు. ఆయన మాట్లాడుతూ. కొత్తపల్లి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎటువంటి సమస్యఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని. ప్రజలను కోరారు

## గోశాలను సందర్శించిన ఎమ్మెల్యే



మాక్లూర్ నవంబర్ 2 ( ప్రజాక్షేత్రం )

గో సంరక్షణ అందరి బాధ్యత అని గోవులను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.మాక్లూర్ మండలం చిన్నపూర్‌లోని దత్తత్రేయ ఆలయం, గోశాల ను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గోశాల కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాల శిథిలావస్థ గురించి ఉపాధ్యాయులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని వినోద్, గో సంరక్షకులు, హెచ్.ఎం. రాజేందర్,ఉపాధ్యాయులు రమణాచారి, వనిత, ప్రవీణ్,ఇతరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి



ఆసిఫాబాద్ నవంబర్ 02 (ప్రజాక్షేత్రం):

పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడికి పాల్పడిన డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ను వెంటనే కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంనాయక్ డిమాండ్ చేశారు. గొడవ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కులగణన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి సంబంధించి తమకు కనీస సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించినందుకు కార్యకర్తలపై డీసీసీ గుండాలు తమపై దాడి చేశారని ఆరో పించారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో కోవలక్ష్మిని గెలిపించేందుకు కేసీఆర్, హరీష్ రావుల నుంచి ప్యాకేజీ తీసుకుని తనను ఓడించారని ఆరోపించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అధ్యక్షుడే పార్టీని నాశనం చేస్తున్నాడని వాపోయారు. పార్టీలో పనిచేసే కార్యకర్తలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆరోపించారు. తమపై దాడికి పాల్పడిన డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, అతని అనుచరులను పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో బాలుడు అనుమానాస్పద మృతి

సంగారెడ్డి,నవంబర్2ప్రజాక్షేత్రం:

జహీరాబాద్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాఠశాల వసతి గృహంలో బాలుడి (12) మృతదేహాన్ని గుర్తించారు. అతడి తల, పెదవులు, కనుబొమ్మలపై గాయాలున్నాయి. హాస్టల్‌లోని మంచంపై నుంచి పడి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు.

# రోడ్ల పై గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మిషన్ పాత్ హోల్ ఫ్రీ ఏపీ "పేరిట రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు
- అనకాపల్లి జిల్లా పరవాడలో సీఎం చంద్రబాబు



పరవాడ నవంబర్ 2 (ప్రజాక్షేత్రం) :



అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో శనివారం రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. సంక్రాంతి పండుగలోపు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని రోడ్లపై గుంతలు పూడ్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పరవాడ గ్రామం లో మిషన్ పాత్ హోల్ ఫ్రీ ఏపీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో సంక్రాంతి పండుగ నాటికి రోడ్లపై ఒక్క గుంత ఉండొద్దని.. అన్ని గుంతలు పూడ్చాల్సిందేననీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం లేనిపోని పనులు చేసి ప్రజలకు చాలా ఇబ్బందులకు గురిచేసిందని, ఐదేళ్లు పాలనలో రోడ్లు పూర్తిగా కోల్పోయి వాటికోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. ఆంధ్ర ఎస్కోబార్ వచ్చి రోడ్లపై గుంతలు పెట్టి వెళ్లారని గత పాలకులపై వంటిపడ్డారు. రాష్ట్రంలోనీ రోడ్లు నరకానికి మార్గాలుగా తయారయ్యా అని... రోడ్లమీద గర్భిణీలు డెలివరీ అయ్యారని... ఈ పాపం గత పాలకులదే అని మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలనలో రోడ్లపై నాట్లు వేయడం, చేపలు పట్టిన దుస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షం వస్తే గతంలో రోడ్లు స్విమ్మింగ్ పూల్ ను తలపించే విధంగా ఉండేవని, రాష్ట్రంలో రౌడీ రాజకీయాలు వద్దని అభివృద్ధి రాజకీయాలే కావాలని పిలుపునిచ్చారు. నేను ఎక్కడికి వెళ్లినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి.. మంచి రోజులు వస్తాయి అని అన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను.. గాడిలో పెడతానని, రోడ్లపై ఎస్కాబార్ పెట్టిన గుంతలు పూడ్చడానికే రూ. 860 కోట్లు అవుతాయని తెలిపారు. ఒకపక్క దేశం అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఏపీలో మాత్రం రోడ్లు ఇలా ఉన్నాయి అంటే దానికి కారణం ఎవరిని ప్రశ్నించారు. అలాంటి నాయకుడు మనకు వద్దని.. అభివృద్ధి మనకు ముద్దు అని అన్నారు. జనవరి నాటికి గుంతలు లేని రోడ్లు తయారు చేస్తామని... ప్రణాళిక బద్ధంగా ఐదేళ్లలో రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖ నుండి అమరావతికి రెండు గంటల్లో చేరుకునేలా చేస్తామని అన్నారు. కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిపోయారని, పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని మండిపడ్డారు.చివరకు ప్రభుత్వ ఆఫీసులను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లు రాష్ట్రంలో స్వేచ్ఛగా నవ్వుకున్న పరిస్థితులు కూడా లేవని, ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా బ్రతుకుతున్నారని అన్నారు.

# అమోయ్ కుమార్ అవినీతి లీలలు..!

- గుట్టల బేగంపేట్ లో 42 ఎకరాలు
- గోపన్ పల్లిలో 50 ఎకరాలు
- శేరిలింగంపల్లి లో 110 ఎకరాలు
- మాధపూర్ లో 5 ఎకరాలు
- హాఫీజ్ పేట్ , కొండపూర్ లో 20 ఎకరాలు
- మోకిల్లాలో బిల్లాదాకలు భూములు 115 ఎకరాలు
- వట్టినాగులపల్లిలో 20 ఎకరాలు
- గండిపేట్ ఖానాపూర్‌లో 150 ఎకరాలు
- మియాపూర్ లో 27 ఎకరాలు.
- గచ్చిబౌలిలో 76 ఎకరాలు
- ఇలా ఎన్నో ప్రభుత్వ భూములను ప్రయివేట్ పరం చేసిన ఘనుడు



ప్రజాక్షేత్రం:రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంపేట్ గ్రామం సర్వే నెంబర్ 63లో ప్రభుత్వానికి 42 ఎకరాల సర్కార్ భూమి ఉండేది. ఈ ప్రాంతంలో ఎకర భూమి విలువ సుమారు రూ.50 కోట్లు ఉంటుంది. అంటే ఈ మొత్తం భూమి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ.2,100 కోట్లు ఉంటుంది. సెత్వార్ రికార్డులను పరిశీలిస్తే ఇప్పటికీ ఈ భూమి సర్కార్ ల్యాండ్ గానే రికార్డ్ లో నమోదై ఉంది. దీనిపై ప్రస్తుతం ఓ ప్రైవేట్ కంపెనీ తరపున కోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ పంచాదీ కోర్టులో ఉండగానే అప్పటి జిల్లా కలెక్టర్ డి.అమోయ్ కుమార్ (కన్ఫర్డు ఐఏఎస్) గతేడాది 2022 డిసెంబర్ లో దీనికి పట్టాలిచ్చేశారు.- అలాగే శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలోని సర్వే నెంబర్ 124/10, 11లలో ప్రభుత్వానికి 50 ఎకరాల ల్యాండ్ ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.40 కోట్ల చొప్పున పలుకుతుంది. ఈ లెక్కన ల్యాండ్ విలువ ఓపెన్ మార్కెట్ లో సుమారు రూ.2 వేల కోట్ల వరకూ ఉంటుంది. అయితే ఇంతటి విలువైన భూమికి తమకు ఎన్వోసీ (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) ఇవ్వాలని గతంలో సిరిస్ లిమిటెడ్ (యజమాని గోకరాజు సుబ్బరాజు అలియాస్ సిరీస్ రాజు) అనే కంపెనీ నాంపల్లిలోని సీసీఎల్ఏకు దరఖాస్తు పెట్టుకోగా.. అప్పట్లో ఆ కంపెనీ అప్లికేషన్ ను రిజెక్ట్ చేయబడింది. కానీ, మన అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ డి.అమోయ్ కుమార్ దీన్ని పట్టా భూమిగా మార్చేసి.. వారికి ఆయాచిత లబ్ధి చేకూర్చడం గమనార్హం.- రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం శేరిలింగంపల్లి గ్రామం సర్వే నెంబర్ 90, 91 టు 102లోని 110 ఎకరాల భూమిని 1964 %-% 65లో అప్పటి ప్రభుత్వం అలూమిని కంపెనీకి కేటాయించింది. ఈ భూమి ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఎకర రూ.50 కోట్లు పలుకుతోంది. దీనిపై ప్రభుత్వం అలూమిని కంపెనీ మరియు అబుబకర్ అనే వ్యక్తుల మధ్య సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోంది. ఈ వ్యవహారాన్ని పరిష్కారించాలని సుప్రీంకోర్టు ఓ కమిషన్ ఏర్పాటు చేసి.. దాని బాధ్యతలను జస్టిస్ నర్సింహా రెడ్డికి అప్పగిస్తూ.. రిపోర్టు సబ్మిట్ చేయాలని ఆదేశించింది. అయితే కొన్ని అనివార్య కారణాల రీత్యా ఇప్పటి వరకూ ఈ కేసులో జస్టిస్ నర్సింహా రెడ్డి సుప్రీం కు నివేదికను అందజేయలేదు. అయితే ఈ పంచాదీ సుప్రీంలో పెండింగ్ లో ఉండగానే.. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, శేరిలింగంపల్లి తహశీల్దార్ వంశీ మోహన్, అప్పటి రంగారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు కలుగజేసుకొని ఓ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం గమనార్హం.- మాదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం సర్వే నెంబర్ 68లో సుమారు 5ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టగా మార్చారు. దీని విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు ఎకరానికి రూ. 60 కోట్లు, మొత్తం భూమి విలువ రూ. 300 కోట్లు. ఇంత విలువైన భూమిని బాధత్యగల జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శేరిలింగంపల్లి తహశీల్దార్ వంశీ మోహన్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసు లు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేశారు.- ఇక శేరిలింగంపల్లి మండలం హాఫీజ్ పేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 80 భూమి ప్రభుత్వానికి సంబంధించింది. ప్రస్తుతం ఈ భూమిపై కోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ భూమితో పాటు కొండాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 87, 88ల్లోని భూమి కలుపుకొని పట్టాలు మంజూరు కావడం విస్మయం కల్గించే వ్యవహారంగా మారింది. ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్లో ఎకర రూ.50 కోట్ల చొప్పున మొత్తం రూ.500 కోట్లు పలుకుతోంది. అయితే ఇంత విలువైన భూమికి అమోయ్ కుమార్, ఆయన తాబేదారు ఆఫీసర్లు పట్టాలిచ్చేయడం విశేషం.- శంకరపల్లి మండలం మోకిలా-కొండాపూర్ గ్రామాల మధ్య 150 ఎకరాల భూమి చాన్నాళ్లుగా వివాదాస్పదంగా ఉంది. ఈ భూమి ఏ గ్రామ పరిధిలోకి వస్తుందనే అంశంపై క్లారిటీ లేదు. వాస్తవానికి సర్వే నెంబర్స్ లేని భూములను బిల్లా దాఖల భూమి అని పిలుస్తుంటారు. వీటిపై హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుంది. కానీ, ఈ విషయాన్ని అస్సలు పట్టించుకోకుండా పాత జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ దీన్ని ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టారు. ఈ భూమికి 555 అనే సర్వే నెంబర్ ను క్రియేట్ చేసి ప్రైవేట్ వ్యక్తులు ప్లాట్లు చేసుకునేందుకు అనుమతించడం గమనార్హం.- శంకరంపల్లి మండలం వట్టినాగులపల్లి గ్రామం సర్వే నెంబర్స్ 186, 187లలో 20 ఎకరాల భూదాన్ భూములుండేవి. ఈ భూమి బహిరంగ మార్కెట్లో సుమారు ఎకరాకు రూ.30 కోట్ల వరకూ పలుకుతోంది. అయితే ఇంతటి విలువైన ల్యాండ్ ను అమోయ్ కుమార్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ యజమాని పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎల్.బి.నగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే డి. సుధీర్ రెడ్డి, సిద్ధిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్ రావు అనుయాయులకు కట్టబెట్టడడం విస్మయం కల్గిస్తోంది. ఫలితంగా అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ నిర్ణయం వల్ల సుమారు రూ.600 కోట్ల స్కాం జరిగినట్లు అర్థమవుతోంది.- గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామంలోని 150 ఎకరాల బిల్లా దాఖల భూమి ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ.6,000 కోట్లుంటుంది. కానీ, ఇంతటి విలువైన ల్యాండ్ కు 65 అనే సర్వే నెంబర్ ను క్రియేట్ చేసి ప్రతాప్ జంగలే, ఇతరులకు పట్టా చేయడం గమ్మత్తుగా ఉంది. వాస్తవానికి సర్వే నక్ష ప్రకారం 65 సర్వే నెంబర్ అదే గ్రామంలోని ఓ కుంటకు సంబంధించింది.- శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామం సర్వే నెంబర్ 69లో 27 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.50 కోట్లు పలుకుతోంది. అంటే ఓపెన్ మార్కెట్ లో దీని వాల్యూ రూ.1,350 కోట్లన్న మాట. అయితే ఇంతటి విలువైన సర్కారీ భూమిలో బిల్డింగ్స్ కట్టుకునేందుకు అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అనుమతులు ఇవ్వడం విస్మయం కల్గిస్తోంది. దీనికి జీహెచ్ఎంసీ అధికారులు, అప్పటి శేరిలింగంపల్లి తహశీల్దార్, సర్వే సెటిల్ మెంట్స్ అధికారులు జీ హుజురు అనడం విడ్డూరంగా ఉంది.- శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని సర్వే నెంబర్స్ 38-54 వరకు గల ల్యాండ్స్ సీలింగ్ సర్ ప్లస్ భూములు. మొత్తం 76 ఎకరాల వరకు ఉంటుంది. ఈ భూమి బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.50 కోట్ల చొప్పున 3,800 వరకు ఉంటుంది. అయిత్తే ఇంతటి విలువైన ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఫినిక్స్ యజమాని చుక్కపల్లి సురేష్, వైసీపీ ఎంపి అయోధ్య రామిరెడ్డి, శిల్పా నాగిరెడ్డి, మినాక్షి రియల్ ఎస్టేట్ సంస్థలు, వ్యక్తులు తిష్ట వేయడం గమనార్హం.- మరోవైపు శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లి గ్రామం సర్వే నెంబర్స్ 36, 37 పూర్తిగా ప్రభుత్వానికి సంబంధించినవే. ఈ రెండు సర్వే నెంబర్స్ లో కలిపి సుమారు 600 ఎకరాలుంటుంది. ఈ భూమిలో నర్సింగరావు, అతని బ్రదర్స్ కు రెవెన్యూ అధికారులు 90 ఎకరాల భూమిని స్వాధీనంలోకి తీసుకునేందుకు అప్పగించడం గమ్మత్తుగా ఉంది. అలాగే సర్వే నెంబర్ 36లో మరికొంత ల్యాండ్ ను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం విస్మయం కల్గిస్తోంది.- మహేశ్వరం మండలం మహేశ్వరం-తుమ్మలూరు గ్రామాల మధ్య ప్రభుత్వానికి 70 ఎకరాల భూమి ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ.210 కోట్ల వరకూ ఉంటుంది. దీన్ని మన పాత జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, మాజీ మంత్రి, మహేశ్వరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అనుయాయులకు కట్టబెట్టే యత్నం చేయడం గమనార్హం.మొత్తంగా అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసిన డి.అమోయ్ కుమార్, ఆయన తాబేదారు ఆఫీసర్లు కలిసి సుమారు రూ.25 నుంచి రూ. 30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ పెద్దల అండతో పరాధీనం చేసేయడం గమనార్హం. గత ప్రభుత్వ నాయకుల అండతో కలెక్టర్ అమోయ్ కుమార్, అప్పటి శేరిలింగంపల్లి మండలం తహశీల్దార్, డిప్యూటి కలెక్టర్ వంశీ మోహన్, రంగారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు వేల కోట్ల రూపాయల విలువ గలగిన ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి, ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టారన్న విషయం ఆధారాలతో సహా బహిర్గతమైనా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డ ఐఏఎస్ లు, ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోకుండా, శాఖలు మార్చి బదిలీలు చేయడం శోచనీయం




ఆదివారం 03 నవంబర్ 2024

ప్రజా క్షేత్రం



# 'కొమరం పులి' లేడీ ఇప్పుడేం చేస్తోంది..!

2010లో పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన 'కొమరం పులి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు నికీషా పటేల్ పరిచయం అయింది. మొదటి సినిమాతోనే పవన్ కళ్యాణ్ వంటి పెద్ద హీరోతో నటించడంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ సినిమా విడుదలకు ముందు వరకు నికీషా గురించి మీడియాలో ప్రధానంగా చర్చ జరిగింది. కానీ ఆ సినిమా డిజాస్టర్‌గా నిలవడంతో ఆమెతో సినిమాలు చేయాలి అనుకున్న వారు డ్రాప్ అవ్వడంతో పాటు, ఒకటి రెండు సినిమాలు చేతి వరకు వచ్చి మిస్ అయ్యాయి. గతంలో ఒక ఇంటర్వ్యూలో నికీషా ఆ విషయాన్ని చెప్పుకొచ్చింది. ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూ ఇండస్ట్రీలో పదేళ్లు కొనసాగింది. తెలుగులో చేసిన మొదటి సినిమా నిరాశ పరచడంతో కన్నడంలో ఈ అమ్మడు సినిమాలు చేసింది. అక్కడ వరుసగా మూడు సినిమాలు చేసింది. ఆ సినిమాలు కన్నడ ప్రేక్షకుల్లో నికీషా కి గుర్తింపు తెచ్చి పెట్టాయి. కానీ స్టార్‌డం మాత్రం తీసుకు రాలేక పోయాయి. తెలుగులో మళ్లీ ఓం 3డి సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా ఫలితం ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ తర్వాత తమిళంలోనూ ఈమె ప్రయత్నాలు కొనసాగాయి. కానీ అక్కడ కూడా పెద్దగా సక్సెస్ దక్కలేదు. తెలుగు లో అడపా దడపా సినిమాలు చేస్తూ కెరీర్ ని నెట్టుకు వచ్చింది. కెరీర్ మొత్తం నికీషా ఎక్కువ శాతం ఫ్లాప్స్ తోనే నెట్టుకు వచ్చింది. తెలుగులో చివరగా 'గుంటూరు టాకీస్ 2' లో నటించింది. ఆ సినిమా సైతం నికీషాకి నిరాశనే మిగిల్చింది. ఆ తర్వాత కొన్నాళ్లు కోలీవుడ్‌లో సినిమాలు చేసిన ఈ అమ్మడు 2019 నుంచి పూర్తిగా సినిమా ఇండస్ట్రీకి దూరం అయింది. సినిమాల్లో నటించకున్నా రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు 5 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. హీరోయిన్‌గా చేయకున్నా రెగ్యులర్‌గా ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఫాలోవర్స్ సంఖ్య పెరుగుతూనే ఉన్నారు. హీరోయిన్ ల స్థాయిలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంది. గత కొన్నాళ్లుగా సినిమాలకు, నటనకు పూర్తిగా దూరంగా నికీషా ఉంటుంది. ఫ్యామిలీతో కలిసి ఈమె యూకే లో ఉంటుంది. 2019 తర్వాత సైతం కొన్ని చిన్న సినిమాల్లో ఆఫర్లు వచ్చినా నికీషా వాటిని సున్నితంగా తిరస్కరించింది. చాలా మంది హీరోయిన్స్ కొన్నాళ్లు బ్రేక్ తీసుకుని సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టడం మనం చూశాం. అదే విధంగా నికీషా పటేల్ సైతం మరికొన్నాళ్ల పాటు బ్రేక్ తీసుకుని యంగ్ హీరోలకు సిస్టర్ రోల్స్ తో రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుంది కదా అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# 'పుష్ప 2' ఐటెం గర్ల్.. వీరిలో మీ ఓటు ఎవరికి?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం "పుష్ప 2: ది రూల్". బ్లాక్ బస్టర్ 'పుష్ప: ది రైజ్' సీక్వెల్‌గా వస్తోన్న ఈ యాక్షన్ డ్రామా కోసం యావత్ సినీ ప్రియులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో 'పుష్ప 2' లో ఐటెం సాంగ్ లో ఏ హీరోయిన్ నటిస్తారో తెలుసుకోవాలని ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ సాంగ్ లో యంగ్ సెన్సేషన్ శ్రీలీల భాగం కానున్నట్లు ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సుకుమార్ సినిమాలలో 'స్పెషల్ సాంగ్స్' ఎంతో ప్రత్యేకంగా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఆయన సినిమాల్లోని 'అ అంటే అమలాపురం', '36 24 36', 'రింగ రింగా' 'డియాలో డియాలా' 'లండన్ బాబూ' 'జిల్ జిల్ జిగేలు రాణి' పాటలు ఆడియన్స్ ను విశేషంగా ఆకట్టుకున్నాయి. 'పుష్ప1' చిత్రంలోని 'ఊ అంటావా మావా' పాట ఎంత పెద్ద హిట్టయ్యిందో చెప్పాల్సిన అవసరం లేదు. ఐటెం భామగా సమంత రూత్ ప్రభు పాన్ ఇండియాని ఊపేసింది. ఇప్పుడు 'పుష్ప 2' మూవీలో కూడా అదే స్థాయిలో ఓ స్పెషల్ సాంగ్ ఉంటుందని ఇప్పటికే మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. పుష్ప 2: ది రూల్" సినిమాలో ఐటెం సాంగ్ కోసం ఇప్పటికే అనేకమంది హీరోయిన్ల పేర్లు వినిపించాయి. పార్ట్-1లో ఆడిపాడిన సమంతానే రెండో భాగంలోనూ ప్రత్యేక గీతం చేయనుందని ముందుగా వార్తలు వచ్చాయి. ఆ తర్వాత 'యానిమల్' బ్యూటీ త్రిప్తి డిమ్రి, 'కల్కి' భామ దిశా పటాని పేర్లు తెర మీదకు వచ్చాయి. చివరిగా శ్రద్ధ కపూర్ పేరు గట్టిగా వినిపించింది. ఐటెం గర్ల్ ని ఇంకా ఫైనలైజ్ చేయలేదని నిర్మాత చెప్పినప్పటికీ, 'స్త్రీ 2' సక్సెస్ తో మంచి ఊపుమీదున్న శ్రద్ధానే కంఫర్మ్ చేసే ఛాన్స్ ఉందని అందరూ భావించారు. కానీ ఇప్పుడు ఉన్నట్టుండి శ్రీలీల పేరు తెర మీదకు వచ్చింది. పుష్ప 2' స్పెషల్ సాంగ్ కోసం శ్రద్ధాకపూర్ అధిక రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని, ఆమె ఇతర ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉండటం వల్ల స్పెషల్ సాంగ్ చేయడానికి ఆసక్తి కనబరచలేదని.. ఇలా అనేక వార్తలు వచ్చాయి. కారణాలు ఏవైనా ఇప్పుడు ఫైనల్ గా శ్రీలీలనే ఐటెం గర్ల్ గా ఫిక్స్ చేసినట్లు టాక్ నడుస్తోంది. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ ఏంటంటే, శ్రీలీలతో పాటుగా సమంత కూడా ఈ పాటలో భాగం కానుందని అంటున్నారు. ఇప్పటికైతే దీని గురించి మేకర్స్ సైడ్ నుంచి ఇంకా అఫిషియల్ కన్ఫర్మేషన్ రాలేదు కానీ, శ్రీలీలను తీసుకున్నారనే ప్రచారంపై అభిమానులు సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. 'పుష్ప 2: ది రూల్" చుట్టూ నెలకొన్న అంచనాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే.. ఓ బాలీవుడ్ హీరోయిన్ ని స్పెషల్ సాంగ్ కోసం తీసుకుంటే నార్త్ మార్కెట్ లో ప్లస్ అవుతుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. త్రిప్తి డిమ్రి లేదా శ్రద్ధా కపూర్ లలో ఎవరైనా బాగుండేదని అంటున్నారు. మరికొందరు సమంతనే ఫిక్స్ చేయాలని కోరుకుంటున్నారు. ఇంకొందరు మాత్రం శ్రీలీల అయితే, అల్లు అర్జున్ కు ధీటుగా డ్యాన్స్ చేయగలదని అభిప్రాయపడుతున్నారు. అందులోనూ సామ్ కూడా ఈ సాంగ్ లో ఉంటుందని అంటున్నారు కాబట్టి, ఈ కాంబోలో వచ్చే ఐటెం నంబర్ తో థియేటర్లు దద్దరిల్లిపోవడం ఖాయమని కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే 'పుష్ప 2' టాకీ పార్ట్ షూటింగ్ అంతా పూర్తయింది. ఇంక మిగిలింది ఐటెం సాంగ్ మాత్రమే. దీని కోసం దేవిశ్రీ ప్రసాద్ ఎప్పటిలాగే అదిరిపోయే ట్యూన్ కంపోజ్ చేసినట్లు తెలుస్తోంది. నవంబర్ 4వ తేదీ నుంచి ఈ పాట చిత్రీకరణ ఉంటుందని సమాచారం. అప్పటి వరకూ పుష్పరాజ్ తో కలిసి స్టెప్పులేసే బ్యూటీ ఎవరనే దానిపై ఇలా వార్తలు వస్తూనే ఉంటాయి.

# ఆ హృదయం వెనుక సీక్రెట్ అదన్న మాట!



సక్సెస్ అయిన భర్త వెనుక భార్య ఉందంటారు. అందుకు ఉదాహరాణ చాలా మంది స్టార్ హీరోలున్నారు. తమ జీవితాల్లోకి భార్యలు వచ్చిన తర్వాత చోటు చేసుకున్న మార్పులు..అందుకున్న విజయాలు ప్రమాణికంగా చెప్పొచ్చు. మహేష్ వెనుక నమ్రత..రామ్ చరణ్ వెనుక ఉపాసనలు మాత్రం కీలక పాత్ర ధారులు. మహేష్ భార్య నమ్రత పెళ్లికి ముందు పెద్ద మోడల్. ముంబైలో పుట్టి పెరిగింది. ఫ్యాషన్ పరంగా ఎంతో అడ్వాన్స్ గా ఉంటుంది. మహేష్ లో ఆ ఫ్యాషెన్ సెన్స్ వెనుక నమ్రత కీలక పాత్ర ధారి. మహేష్ వేసుకునే దుస్తులన్నీ నమ్రత ఎంపిక చేసినవే. ఈ విషయాన్ని చాలా సందర్భాల్లో మహేష్ ఓపెన్ గానే చెప్పారు. తనలో ఆఛేంజ్ వెనుక కారణం నమ్రత అనే అంటారు. అలాగే కోలీవుడ్ హీరో సూర్య లో కూడా ఫ్యాషెన్ సెన్స్ వెనుక కారకురాలు భార్య జ్యోతిక అని ఆలస్యంగా చెప్పారు. గజినీ సినిమాలో హృదయం ఎక్కడున్నాదిసాంగ్ ఎంత పెద్ద హిట్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. అదో ట్రెండ్ సెట్టర్ సాంగ్ . ఇప్పటికీ కాలర్ టోన్ గా, రింగ్ టోన్ గా మారుమ్రోగుతూనే ఉంటుంది. అందులో సూర్య వేసుకున్న ఫ్యాషన్ దుస్తులు ఎవరు డిజైనర్ అనుకుంటున్నారు? జ్యోతికనే. ఆ పాటకు సంబంధించి ప్రత్యేకంగా తానే ఆ డిజైన్స్ అన్నింటిని ఎంపిక చేసిందిట. సినిమాకి కాస్ట్యూమ్ డిజైనర్ ఉన్నా? ఆ పాటకు మాత్రం జ్యోతిక ఛార్జ్ తీసుకుని సూర్య ఈ పాటకి ఇలాంటి డ్రెస్సులు వేసుకుంటే బాగుంటుంది అని సలహా ఇవ్వడంతో ఆమెని ఫాలో అయినట్లు సూర్య తెలిపారు. అప్పటి నుంచి జ్యోతిక ఎంపిక చేసిన దుస్తులే కొంటానన్నారు. జ్యోతికను పెళ్లి చేసుకున్న తర్వాత తనలో వచ్చిన మార్పులకు భార్యనే కారణంగా చెప్పుకొచ్చారు. వ్యక్తిగతంగా తన కోసం ఎంతో శ్రమిస్తుందని..ఎన్నో త్యాగాలు సైతం చేస్తుందన్నారు.

# ఎవరినీ ఇబ్బంది పెట్టాలని అలా అనలేదు: కిరణ్ అబ్బవరం




టాలెంటెడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం తన తాజా చిత్రం 'క'తో సాధించిన విజయాన్ని ప్రేక్షకులతో పంచుకున్నారు. ఈ సినిమా విజయోత్సవ కార్యక్రమంలో, 'క' చిత్రానికి సీక్వెల్‌గా 'క 2' ప్లాన్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. సినిమాపై విపరీతమైన స్పందన లభించడంతో కిరణ్ అభిమానుల పట్ల తన కృతజ్ఞతలు తెలియజేశారు. "మా సినిమాని ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ స్థాయి విజయాన్ని ఊహించలేదు" అని ఆయన తెలిపారు. "మేము కేవలం నాలుగు ప్రీమియర్ షోలు మాత్రమే ప్లాన్ చేశాం, కానీ ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా చాలా చోట్ల ప్రీమియర్స్ నిర్వహించాం. 82 ప్రీమియర్ షోలలో హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టిన విషయం ఎంతో ఆనందకరం. ఈ విజయంతో ప్రేక్షకులు నన్ను తమ కుటుంబ సభ్యుడిగా భావించడం గొప్ప అనుభూతిని కలిగించింది" అని అన్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భావోద్వేగంతో చేసిన ప్రసంగం గురించి స్పందిస్తూ, "నా కుటుంబం, ముఖ్యంగా మా అమ్మ పడిన కష్టం గురించి పంచుకోవాలనుకున్నా. గతంలో నా పై వచ్చిన విమర్శలపై బాధతో కూడా కొంత మాట్లాడాను. ఆ స్పీచ్ లో బాధను పంచుకున్నాను, ఎవరినీ ఇబ్బంది పెట్టాలని కాదు" అని ఆయన క్లారిటీ ఇచ్చారు. 'క 2' గురించి ఆసక్తికర విషయాలను కూడా కిరణ్ వెల్లడించారు. "కృష్ణగిరి ప్రాంతంలో మూడున్నర గంటలకే చీకటి పడుతుందని మొదటి భాగంలో చూపించాం. ఈ నేపథ్యాన్ని ఇంకా విస్తరించి, ఆ పరిణామాలు ఏమిటి, దాని వెనుక గల మిస్టరీ ఏమిటి వంటి అంశాలను 'క 2'లో చూపించబోతున్నాం. ఈ సీక్వెల్ మరింత ఆసక్తికరంగా ఉంటుందనే నమ్మకం ఉంది" అని చెప్పడం ద్వారా ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహం కలిగించారు. నవంబర్ 8న మలయాళంలో 'క' రిలీజ్ కాబోతుందని ప్రకటించిన కిరణ్, "తమిళ అభిమానుల నుంచి కూడా మన సినిమాకి మంచి స్పందన వస్తోంది. తెలుగు వెర్షన్ అయినా తమిళనాడులో కొన్ని షోలు వేయాలని వారు కోరుతున్నారు" అని తెలిపారు. ఈ విజయం వెనుక తన సతీమణి రహస్య ప్రోత్సాహం ఎంత ముఖ్యమైందో కూడా వివరించారు. సుజీత్ - సందీప్ దర్శకత్వంలో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌లో తన్వీ రామ్, నయన్ సారిక, అచ్యుత్ కుమార్ వంటి ప్రతిభావంతులైన నటులు కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా కొత్తగా 186 స్క్రీన్స్‌లో అదనంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 'క' విజయంతో సంతోషంలో ఉన్న కిరణ్ అబ్బవరం, ఈ విజయాన్ని మరింతగా ఆస్వాదిస్తూ 'క 2'తో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సన్నద్ధమవుతున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330